# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 268

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | ఆదివారం 30, మార్చి 2025










# కుంభమేళా తరహాలో రజతోత్సవం

**బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీని చాలెంజ్‌గా తీసుకున్న నేతలు**

### మరోసారి పాత కరీంనగర్ జిల్లా పరిధిలోనే సభ

### భారీ బహిరంగ సభకు 1200 ఎకరాల స్థలం

### 10 లక్షల జనాభాను తరలించడమే లక్ష్యం

గతంలో కనీవిని ఎరుగని రీతిలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను నిర్వహించేందుకు ఆ పార్టీ సిద్ధం అయింది. ఈ సభను అటు పార్టీ అధినేత చాలెంజ్‌గా తీసుకున్నారు. అందులోభాగంగానే మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. సభ సక్సెస్ కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. కుంభమేళా తరహాలో ఈ సభను నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. అంటే.. పార్టీ ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో అర్థం చేసుకోవచ్చు. అయితే సభా వేదికగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎల్కతుర్తిని ఎంపిక చేశారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రస్తుతం ఎల్కతుర్తి హన్మకొండ జిల్లా పరిధిలో ఉన్నప్పటికీ.. ఉమ్మడి కరీంనగర్ జిల్లానే సెంటిమెంటుగా తీసుకొని అధినేత ఇక్కడి స్థలాన్ని ఫైనల్ చేసినట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాలకు అనుసంధానంగా, అనువుగా ఉండేలా ఎల్కతుర్తిని ఎంపిక చేశారు. ఈ మేరకు అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయించారు. అందులో భాగంగా ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లా సన్నాహక సమావేశం కూడా నిర్వహించారు. సభకు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

2



### భారీ జనసమీకరణకు కసరత్తు

ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న సభను ఎలా అయినా సక్సెస్ చేయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ అధిష్టానం ప్లాన్ చేస్తోంది. లక్షలాది మందిని తరలించి బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలని సిద్ధం అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నారు. అయితే 1,200 ఎకరాలకు గాను రైతుల నుంచి అంగీకార పత్రాలు కూడా తీసుకున్నారు. మొత్తం 1,200 ఎకరాల్లో పార్కింగ్, సభావేదికలు ఏర్పాటు చేయబోతున్నారు.

# ఒవైసీ సహా ఎవరు అడ్డుపడ్డా... వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు

- అతి త్వరలోనే పార్లమెంట్ ఆమోదించడం తథ్యం
- మజ్లిస్ దేశద్రోహ పార్టీ
- కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్
- బండి సంజయ్ ను సన్మానించిన న్యాయవాదులు
- న్యాయవాదుల కాన్ఫరెన్స్ హాలు కోసం రూ.50 లక్షలిస్తానని హామీ



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. ఒవైసీసహా కుహానా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్ లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. శనివారం కరీంనగర్ లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరై ప్రసంగించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే...ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి కేసులు ఎదుర్కొన్న. 109 కేసులు నాపై ఉన్నాయి. పలుమార్లు జైలుకు పోయిన. ప్రతిసారి నన్ను కాపాడుతోంది న్యాయవాదులే. వారి సంక్షేమం కోసం అన్ని విధాలా సహకరిస్తా. న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు క్రుషి చేస్తా..వక్ఫ్ బోర్డు బిల్లు పై మజ్లిస్



నేత ఒవైసీ అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. దేశమంతా వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు పలుకుతున్నరు. ఒవైసీలాంటి ఎంత మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు. పార్లమెంట్ లో ఆమోదించి తీరుతాం. ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించాం. పార్లమెంట్ సంఘం సమావేశమై నివేదిక కూడా సమర్పించింది. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యం. మతం కోణంలో ఆలోచించి దీనిని అడ్డుకోవడం సరికాదు. అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది. వక్ఫ్ బోర్డు పేరు తీరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసు. ఈ కరీంనగర్ లోనే ఓ పేద వ్యక్తి తరతరాల నుండి ఇంటిని నిర్మించుకున్నరు. వాళ్ల తాత, ముత్తాతలు ఆ ఇంట్లోనే ఉంటున్నారు. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పాల్జేశారు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయి. అందుకే దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సవరణ బిల్లు రూపొందించాం. దీనిని మతం కోణంలో చూపి రెచ్చగొట్టాలని కుహానా లౌకిక వాదులు చూస్తున్నారు. ఒవైసీ సహా కుహానా లౌకిక వాదులు ఎవరు అడ్డుకున్నా ఈ బిల్లు ఆగదు... దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంది.



## మంత్రి పొన్నంను కలిసిన కార్యవర్గం



**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్ :** నూతనంగా ఎన్నికైన కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం( పెటా- టిఎస్) అధ్యక్షులు బాబు శ్రీనివాస్, కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్ రాష్ట్ర రవాణా. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా కలిసారు.
ఈ సందర్భంగా అధ్యక్ష.కార్యదర్శులు మంత్రి గారికి పూల మొక్కను బహుకరించి సన్మానించారు.
ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు వ్యాయామ విద్య పటిష్టతకై ప్రతి పాఠశాలలో పిఈటి పోస్ట్ ఉండేలా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ. రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఇందుకు క్రీడలకు కేటాయించిన బడ్జెట్ ఉదాహరణగా చెప్పారు. కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు బన్సీలాల్, రామనంద తీర్థ, బాలసాని రాజ్ కుమార్, దొడ్డ వీర్ పాల్ రెడ్డి. బూట్ల రాజ మల్లయ్య పాల్గొన్నారు.

## ఈద్గా వద్ద ఏర్పాట్ల పరిశీలన



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం సాలెహ్ నగర్ ఈద్గా వద్ద నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మున్సిపల్ ఈఈ శ్రీనివాస్ లతో కలిసి, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్, ఈద్గా ముతవల్లి షేక్ అబూ బకర్ ఖాలీద్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీకి చెందిన పలువురు మాజీ కార్పొరేటర్ల తో కలిసి పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈద్ నమాజ్ ఏర్పాట్లను పరిశీలిం చారు. ఈద్-ఉల్-ఫితర్ రమజాన్ నమాజ్ ఆచరిం చేందుకు సుమారు 25వేల మంది పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తరలిరానున్న నేపథ్యంలో ప్రభుత్వపరంగా చేస్తున్న ఏర్పాట్లు, వసతులు అందరికీ సౌకర్యవంతంగా ఉండాలని, గులాం అహ్మద్ హుస్సేన్, ముతవల్లి షేక్ అబూ బకర్ ఖాలీద్, అబ్బాస్ సమీలు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆరుచోట్ల ఈద్గాల వద్ద ఎంఐఎం పార్టీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వపరంగా ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని గులాం అహ్మద్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల అధికారులు నమాజ్ ఆచరించేందుకు వచ్చే వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని, షామియానాలతోపాటు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఎంఐఎం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, ఖమరుద్దీన్, నాయకులు అబ్దుల్లా ఖాన్, యునూస్, ఎస్సార్ డెకోరేటర్స్ యజమానులు రిజ్వాన్, షాకిర్, మున్సిపల్ అధికారులు లచ్చిరెడ్డి, సల్మాన్, ఖాలీద్, బీఆర్ఎస్ నాయకులు మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కుటుంబానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నిస్తే కేసీఆర్ కుటుంబం పై వ్యక్తిగత ఆరోపణలు చేసిన ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ వెంటనే కేసీఆర్ కుటుంబానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు పసుల చరణ్ డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మల్యాల మండలం మానాల గ్రామంలో దళితులు,ఇతరుల భూములు లాక్కోని ఎదిరిస్తే బస్సుల్లో ఎన్ ఎస్ యూ ఐ



కార్యకర్తలను దింపి గుండాగిరి చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు.మానాల శివారులో నీ ఫామ్ హౌస్ వేదికగా రాజకీయాలు,సెటిల్మెంట్లు చేస్తుంది వాస్తవమా కాదా...అనిమా భూమి మాకివ్వండని రోడ్డెక్కితే...తిరగబడితే పంచాయితీ తెంపాలని...జగిత్యాల నుండి జంపుడ్ ఎమ్మెల్యే తో మధ్యవర్తి ద్వారా బేరానికి వచ్చింది వాస్తవమా కాదా అని దమ్ముంటే నీ గ్రామంలో ని నిజాయితీ నిరూపించుకోవాలని సూచించారు. అధికారం ఉందికదా అని ఇష్టం ఒచ్చినట్టు మాట్లాడితే ఊరుకోము హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఏ రజి, కొండ యుగంధర్, సంతోష్ , పూసల పవన్ చారి, గాలిపెల్లి రత్నాకర్ పాల్గొన్నారు







## రాజ్యాంగ పరిరక్షణ

# పాదయాత్ర విజయవంతం చేయాలి

- ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- బిజెపితో ప్రమాదంలో రాజ్యాంగం
- ప్రజాస్వామ్యాన్ని కాపాడానికై పాదయాత్ర
- జిల్లా కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్ టౌన్ ఎలగందల్ టైమ్స్ : బిజెపి నేత కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ను అవమాన పరిచేలా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాజ్యాంగ పరిరక్షణ పేరుతో పాదయాత్ర చేపడుతున్నామని రాజ్యాంగాన్ని కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఏప్రిల్ 2 నుండి ప్రారంభమయ్యే పాదయాత్ర విజయవంతమే లక్ష్యంగా శనివారం స్థానిక ఇందిరా గార్డెన్ లో అసెంబ్లీ నియోజకవర్గ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాదయాత్రలో చేపట్టబోయే కార్యక్రమాలను రూట్ మ్యాప్ వివరాలను వెల్లడించారు.

**బిజెపి పాలనలో ప్రమాదంలో రాజ్యాంగం..**
**కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

బీజేపీ పాలనలో ప్రమాదంలో పడుతున్న రాజ్యాంగాన్ని, ప్రజా స్వామ్యాన్ని కాపాడటానికి ఈ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా నాడు మహాత్మా గాంధీ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమింపబడి 100 రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు.కష్ట పడ్డ కార్యకర్తలకు తప్పకుండా అవకాశాలు వస్తాయని ఎవరు వొచ్చిన, ఎవరు రాకున్నా పాదయాత్ర ఆగేదిలేదని తేల్చి చెప్పారు. ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి ఒక డివిజన్ నుండి మరొక డివిజన్ కు ఇలా పాదయాత్ర కొనసాగుతుందని గతంలో ప్రతిపక్ష హెూదాలో ప్రజా సమస్యలపై గడప గడపకు తిరిగి పాదయాత్ర చేపట్టిన స్ఫూర్తి తో పాదయాత్ర చేపట్టాలని పిలుపునిచ్చారు.





పిసిసి జిల్లా నియోజకవర్గ సమన్వయకర్తలు రుద్ర సంతోష్, నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహాత్ములను తక్కువగా చేసి చూపిస్తుంది నేటి బీజేపీ కేంద్ర ప్రభుత్వం, సోషల్ మీడియా వేదికగా గాంధీ కుటుంబం పై విషం చిమ్ముతూ వాస్తవాలతో అభూత కల్పన తో ప్రజలలో ద్వేషం నింపుతున్నారన్నారు. ఏప్రిల్ 2 నుండి ప్రారంభం కానున్న ఈ పాదయాత్ర ను ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది, ఇందుకు సంబంధించిన మెడల్ కిట్ లను పిసిసి నుండి దాదాపు 1000 సెట్లు జిల్లా లోని అన్ని మండలాలకు, పట్టణాలకు అందజేశాం అన్నారు. అంబేద్కర్ ఫోటో, మహాత్మా గాంధీ ఫోటో, రాజ్యాంగ పుస్తకం, జాతీయ జెండా, మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన ప్రతులు ఉంటాయన్నారు. మనం చేపట్టే ఈ పాదయాత్రపై ప్రజల్లో చర్చ జరిగే విధంగా పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యే విధంగా చూడాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడు, వారిని దళితులకే పరిమితం చేయవద్దని ఈ పాదయాత్రలో అన్ని వర్గాలవారు, అన్ని కులాల వారు అంబేద్కర్ చిత్రపటాన్ని చేతబూని వారి భవిషత్ తరాలకు మానవులంతా ఒకటే అందరికీ సమాన హక్కులు ఉండాలని అంటరానితనాన్ని రూపుమాపాలన్న అంబేద్కకర్ ఆశయాలను ప్రజలకు చూపిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేసి, గ్రామం, పట్టణంలోని ప్రధాన చౌరస్తాల వద్ద సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన హామీలను ప్రచారం చేయాలని డప్పులు, జెండాలు, ప్రచార రథంలో ఒక పండుగ వాతావరణంలో ఈ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని ఇందుకు సంబంధించిన నివేదికను పిసిసి కి అందజేయబడుతుందని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ పొరుగు దేశాలతో పోల్చుకుంటే ఈ దేశం, ఈ దేశంలోని ప్రజలు సురక్షితంగా ఉన్నారంటే అది మన రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యవస్థ తోనే, అలాంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి పౌరిణిపై, ప్రతి కార్యకర్తపై ఉందని గుర్తు చేశారు.బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతి తీసుకువచ్చే ప్రయ త్నం చేస్తుందని అంబేద్కర్ పై, రాజ్యాంగంపై తమ దాడి కొనసాగిస్తున్నారని దుయబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో పరిపాలన ప్రారంభించిన నాటి నుండి చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు వివరించాలనిస్వతంత్ర ఉద్యమంలో మనం పాల్గొనకపోయినా ఆ ఉద్యమాన్ని నడిపి స్వాతంత్ర్యాన్ని సాధించి మనకు స్వేచ్ఛ ను అందించిన మహాత్మా గాంధీ స్ఫూర్తిగా తీసుకొని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో ఈ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టాలన్నారు.అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లనే నేడు మనమంతా సమాజంలో గౌరవంగా బ్రతుకుతున్నాము, రాజ్యాంగాన్ని అంత మొందించాలని బీజేపీ బిఆర్ నేతలు ప్రయత్ని స్తున్నారని మండిపడ్డారు. పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి తీసు కెళ్లడం ద్వారా రేపు రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన ఉన్నవారికి మంచి అవకాశంగా భావించవచ్చన్నారు.ఈ సమావే శంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, కామిడీ రామ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, పిసిసి మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి చర్ల పద్మ, వాణిజ్య సెల్ అధ్యక్షులు ఎలగందుల మల్లేశం, నియోజకవర్గానికి చెందిన మండల కోఆర్డినేటర్ మామిడి అనిల్ కుమార్ బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇన్చార్జులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉగాదికి సిద్ధమైన శ్రీ మహాశక్తి దేవాలయం

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలకు సిద్ధమైంది. తెలుగు నూతన సంవత్సరం ఉగాది వేడుకలను పురస్కరించుకొని శ్రీ మహాశక్తి దేవాలయానికి కరీంనగర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి తరలివచ్చే అశేష భక్తులకు కనువిందు చేసేలా అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణతో పాటు దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఆదివారం రోజున ఉగాది పండుగను పురస్కరించుకుని దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం 4:30 గం.లకు శ్రీ మహాదుర్గ,శ్రీ మహాలక్ష్మి,శ్రీ మహా సరస్వతి అమ్మవార్లకు అభిషేకం అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక



అలంకరణ చేపట్టనున్నారు. ఉదయం 7 గంటలకు ఉగాది పచ్చడి వితరణ, సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు పంచాంగ శ్రవణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేవాలయంలో జరుగునున్న పంచాంగ శ్రవణ కార్యక్రమానికి కేంద్ర మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు హాజరుకానున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా విచ్చేస్తున్న ఉగాది (తెలుగు నూతన సంవత్సరం) విశ్వావసు నామ సంవత్సరంలో దేవాలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సమస్త హిందూ బంధువులంతా పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# ఉగాది సుఖసంతోషాలు పంచాలి..

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
- ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు.



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** తెలుగు నూతన సంవత్సరం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ ప్రజలందరికీ సుఖ సంతోషాలు పంచాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆకాంక్షించారు. ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలందరికీ రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఉగాది ప్రజలంతా సంతోషంగా, ఆనందంగా జరుపుకునే పండుగని, కొత్త సంవత్సరం మన ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని పేర్కొన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల్లో శాంతి, శ్రేయస్సు, సామరస్యం, సంతోషాలను పంచుతుందని తెలిపారు. తెలుగు సంవత్సరం ప్రారంభమయ్యే ఈ ఉగాది మనందరికీ ఎంతో ప్రత్యేకమైనదని, ఈ వేడుకను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకో వాలని సూచించారు. కొత్త చిగురులు వేసే వసంత రుతువు మొదలయ్యేదీ ఈ పర్వదినం నుంచేనని తెలిపారు. వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది.. రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చనున్నదని రాజేందర్ రావు చెప్పారు. సాగునీరు, తాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణ లో నిత్య వసంతం నెలకొన్న దని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా దాని అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచింద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రం మరింత గొప్పగా అభివృద్ధి సాధిస్తుందని రాజేందర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మరోసారి ప్రజలందరికీ రాజేందర్ రావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# శాతవాహన యూనివర్సిటీలోనే ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి




**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి, హుస్నాబాద్ కి తరలిస్తున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శాతవాహన యూనివర్సిటీ ముందు ధర్నా నిర్వహించి అనంతరం అసిస్టెంట్ రిజిస్టర్ కిషోర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిలు గజ్జెల శ్రీకాంత్ , మచ్చ రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా లో ఇంజనీరింగ్ కళాశాల కళ గానే మిగిలిపోతుందని వారు అన్నారు. ఉత్తర తెలంగాణలో కరీంనగర్ విద్యా కేంద్రం గా మారుతున్న తరుణంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో చేరి డొనేషన్ ఫీజులు కట్టలేక విద్యకు దూరమైన పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి ఇప్పటికైనా నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని శాతవాహన యూనివర్సిటీలోనే ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగిది ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కాంపల్లి అరవింద్, రామారాపు వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్ , టౌన్ అధ్యక్ష కార్యదర్శులు రాము, హేమంత్, నాయకులు సురేష్ , సాగర్, సందీప్, సందేశ్ , రాకేష్, వరుణ్ పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలి

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** కరీంనగర్ మండలం జూబ్లీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు "విద్యలు జీవన నైపుణ్యాల అవసరం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు రోజువారి జీవితంలో ఎదురయ్య సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఉపయోగపడే నైపుణ్యాలను విద్యార్థులకు వివరించడం జరిగిందని ముఖ్యంగా తోటి విద్యార్థులతో సరదాగా ఉండాలని సూచించారు. తన జన్మదినం సందర్భంగా విద్యార్థులకు అట్టలు మరియు ఇంగ్లీష్ కథల పుస్తకాలు అందచేశారు. ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టర్ జలజ గారు ఉపాధ్యాయులు సంస్థ సభ్యులు నయన్ పటేల్, హిమ సాయి, దేవి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కళ్యాడపు ఆగయ్య ఆధ్వర్యంలో శనివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. భరత్ టాకీస్ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ పథకాన్ని ఎగరవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సమన్వయకర్తల నియామకం

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న" జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమం ఏప్రిల్ 2 నుండి జిల్లాలో నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమ నిర్వహణ కోసం మండలాల వారీగా సమన్వయకర్తలను శనివారం నియమించారు. మామిడి అనిల్ కుమార్- కరీంనగర్ రూరల్ మండలం కర్ర సత్య ప్రసన్న రెడ్డి- కొత్తపల్లి మండలంపత్తి కృష్ణారెడ్డి- చొప్పదండి మండలం, సుధ గోని లక్ష్మీనారాయణ గౌడ్- గంగాధర మండలంరహమత్ హుస్సేన్- రామడుగు మండలం, పులి ఆంజనేయులు గౌడ్- మానకొండూర్ మండలం, ఎస్.కె సిరాజ్ హుస్సేన్- తిమ్మాపూర్ మండలం, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి- కేశవపట్నం మండలం, కొర్వి అరుణ్ కుమార్- గన్నేరువరం మండలం, బానోతు శ్రావణ్ నాయక్- హుజూరాబాద్ మండలం, నడిపెల్లి అశోక్ రావు- జమ్మికుంట మండలం, పులి కృష్ణ- ఇల్లందకుంట మండలం,కల్వల రాంచందర్, గోపు మల్లారెడ్డి- వీణవంక మండలం, బత్తిని శ్రీనివాస్ గౌడ్- సైదాపూర్ మండలం, గడ్డం విలాస్ రెడ్డి- చిగురుమామిడి మండలానికి నియమించారు.

## బొమ్మకల్ స్కూల్లో ఉగాది వేడుకలు



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** నగరంలోని బొమ్మకల్ ప్రభుత్వ పాఠశాల లో ఉగాది సంబరాలు నిర్వహించారు .. ఏ ఏ పీ సీ చైర్మన్ హరిక, స్కూల్ బొమ్మకల్ ఉపాధ్యాయులు, రిటైర్డ హెచ్ ఎం శ్రీదేవి , గీత, ఇతర సిబ్బంది, సి ఆర్ పి రవిచంద్ర, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఉగాది మరియు పచ్చదన పరిరక్షణన, మన పండుగల విశిష్టతను నాటకీకరణ ద్వార ప్రదర్శించారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ ఇక ముందు నిర్వహించే ప్రతి కార్యక్రమాలలో అందరి సహాయ సహకారాలు ఇదే విధంగా ఉండాలని, విద్యార్థుల సంఖ్య మరింత పెంచడానికి అందరు సహకరించాలని కోరారు.

## కాషాయ ధ్వజం పంపిణీ

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** 31 డివిజన్ పరిధిలోని లక్మినగర్ నివాసి దేవసాని సరస్వతి సత్యనారాయణ ఆధ్వర్యంలో విశ్వవసు తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా ప్రతి ఇంటికి కాషాయ ధ్వజం పంపిణీ చేశారు. కరుణాకర్, రాజేష్, శంకర్,రామారావు, పాపన్న, పవన్ ,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్, ఓబీసీ రాష్ట కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు,ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్, సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయి కృష్ణ, మాసం గణేష్, పసుపులేటి శివానందం, గర్దాస్ సతీష్, వంగ సంప త్ పటేల్, వంశీ. శశికాంత్ పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవించని వారికి దేశాన్ని పాలించే అర్హత లేదు

- మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ





**ఎల్ఎండీ, ఎలగందల్ టైమ్స్ :** మహనీయులను, రాజ్యాంగాన్ని గౌరవించని పార్టీలకు దేశాన్ని పాలించే అర్హత లేదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మహనీయులను అవమానపర్చేలా వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట చేపట్టిన దేశవ్యాప్త ప్రచారోద్యమంలో భాగంగా శనివారం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన నియోజవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలు క్షమించర న్నారు. మహనీయుల చరిత్రను మరుగున పర్చాలనే కుట్రలో భాగంగానే వారిపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. పార్లమెంట్ వేదికగా అమిత్ షా మహాత్మాగాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలు దేనికి సూచిక అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అమిత్ షా వ్యాఖ్యలను తప్పుపట్టకుండా ప్రధాని నరేంద్ర మోడీ సహా ఆ పార్టీ ఎంపీలంతా మౌనం దాల్చడంతో షా వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ సమర్థించినట్టుగా తేటతెల్లమైందని ఆయన పేర్కొన్నారు. మహనీయులను అవమానించే వారికి, రాజ్యాంగాన్ని కించపర్చే వారికి దేశాన్ని పాల్పించే అర్హత లేదన్నారు. మహనీయులపై సాగిస్తున్న కుట్రపూరిత వైఖరిని ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట ప్రచార కార్యక్రమాలు నిర్వహిం చాలని, పార్టీ శ్రేణులంతా భాగస్వాములైన బీజేపీ తీరును గండగడుతూ ప్రజలను జాగృతపర్చాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, గోపగోని బసవయ్య గౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, సిరాజ్ హుస్సేన్, మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పసుల వెంకటి, ఉప్పుగల్ల మల్లారెడ్డి, జెల్ల ప్రభాకర్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, దేవేంద్ర, సత్యారెడ్డి, ఎల్లందుల ప్రసాద్, ఎం రాజేశం, తాట్ల వీరేశం, సురేందర్, పాశం రాజేందర్ రెడ్డి, హన్మంతరెడ్డి, నారాయణరెడ్డి, మీస సత్యనారాయణ, సాయిరి దేవయ్య, అంజిత్ రావు, రామిడి తిరుపతి, సందీప్ కుమార్, బండిపల్లి రాజు, శ్రీనివాస్ రెడ్డి, బండారు రమేశ్, మాచర్ల ఆంజనేయులు, పోలు రమేశ్, రాము, తమ్మనవేణి రమేశ్ కుమార్ యాదవ్,కోంద్ర సురేష్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విరమణ పొందిన ముగ్గురు అధికారులు



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** 1. కరీంనగర్ సీసీఎస్ నందు పనిచేస్తున్న ఏఎస్సై వీరయ్య 39 సంవత్సరాలు,
2. గంగాధర పోలీసు స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న డి రమణారెడ్డి 39 సంవత్సరాలు,3. కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న ఎం బుచ్చయ్య 33 సంవత్సరాలు, సుదీర్ఘ కాలంపాటు పోలీసు శాఖకు సేవలందించి శనివారం పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి కి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవా లన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు పోలీస్ కమీషనర్ పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మాన మహోత్సవం

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** కరీంనగర్ పట్టణంలో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఈరోజు పదవి విరమణ సన్మాన సభలో, పాల్గొన్న పదవ తరగతి 1993-1994 బ్యాచ్ తరపున హార్థిక శుభాకాంక్షలు. అదేవిధంగా విద్యా శాఖలో 33 సంవత్స రాలు బాధ్యతగా నిర్వహించి ఎంతోమంది విద్యార్థులను భావిత భారత పౌరులుగా, తీర్చిదిద్దిన శ్రీమతి జ్యోతిలక్ష్మి మేడం కు అభినందనలతో పూర్వ విద్యార్థులు పాల్గొని ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది. భాగంగా, ఆనంద్ రాజ్ ,సతీష్, రాజకుమార్, నాగరాజు, నదీముద్దీన్, నవీన్ రాజ్, శంకర్, సురేష్, రమేష్, మాధవి ,సరిత, సునీత, శ్రీ చరణ, స్నేహాలత, ఉదయచంద్రిక పాల్గొన్నారు.

## ఏప్రిల్ 12న వీర హనుమాన్ విజయ యాత్ర



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** ఏప్రిల్ 12వ తేదీన నగరంలోవీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహిస్తున్నట్లు విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్ , భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ కన్నం శంకర్ తెలిపారు. ఈ యాత్రకు సంబంధించిన కరపత్రాలు,వాల్ పోస్టర్లనుశనివారం బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ యాత్ర గాంధీ రోడ్డులోని రామాలయం వద్ద ప్రారంభమై టవర్ సర్కిల్, ప్రకాశం గంజ్, కమాన్ చౌరస్తా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, బస్టాండ్, గీత భవన్, కోర్టు రోడ్డు, మంచిర్యాల చౌరస్తా మీదుగా కొనసాగు తుందని తెలిపారు. ఈ యాత్ర ద్వారా హిందూ సమాజన్ని జాగృతం చేయడానికి విశ్వహిందూ పరిషత్ ప్రాంత ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్‌హాజరవుతారని చెప్పారు. ప్రాంత గోరక్ష కమిటీ సభ్యుడు ఊటుకూరి రాధాకృష్ణారెడ్డి, జిల్లా సహా కార్యదర్శి తోట రాజేందర్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ గుజ్జేటి రాజేందర్, నగర కన్వీనర్ ఎల్లబోయిన మహేష్, నగర గోరక్ష ప్రముఖ్ వంశీ, నగర విద్యార్థి ప్రముఖ్ సంతోష్, నగర సహా సంయోజక్ రంజిత్, అలిమిల్ల సతీష్, నగర సత్సంగ్ ప్రముఖ్ వంగర ఆంజనేయులు,భజరంగ్ దళ్ నగర కన్వీనర్ మహేష్ యాదవ్,అఖిల్,అశోక్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలి



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** రాబోయే పండుగలను కుల మతాలకు అతీతంగా స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ కోరారు. శనివారం కరీంనగర్ పోలీసు కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు పలు మతాలకు చెందిన పెద్దలతో శాంతి సంక్షేమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ రానున్న ఉగాది , రంజాన్ , శ్రీరామనవమి మరియు హనుమాన్ జయంతి సందర్భంగా ప్రజలంతా పండుగలను కలిసిమెలిసి స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకో వాలని కోరారు. ఇతర వర్గాలకు ఇబ్బంది కలిగే విధంగా ఆకతాయిలు సామజిక మాధ్యమాల్లో పెట్టు పోస్టులను నమ్మవద్దని వాటిని వాస్తవాల కాదా గమనించాలని , అటువంటివి ఏదైనా దృష్టికి వస్తే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని వారు కోరారు. ఇటువంటి చర్యలకు పాల్పడే బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుం టామని తెలిపారు. టౌన్ ఏసీపీ వెంకట స్వామి , ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ కరీంనగర్ వన్ టౌన్ , సృజన్ రెడ్డి కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇతర మత పెద్దలు అధికారులు పాల్గొన్నారు.